ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 19 జులై, 2026 | పేజీలు : 08


## 'నాయిని'ని పరామర్శించిన మైనంపల్లి హన్మంతారావు



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** అధైర్యపడకు అండగా ఉంటామంటూ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయిని నరసింహారెడ్డికి భరోసా ఇచ్చారు. ఇటీవల శస్త్ర చికిత్స జరగగా ఇంట్లో విశ్రాంతి పొందుతున్న రాష్ట్ర కిసాన్ సెల్ కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డిని, కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరమార్శించారు. పార్టీ జెండాను నమ్ముకొని పని చేసిన మీకు తప్పక అవకాశం వస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్‌లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, తప్పేట శంకర్, గంప మహేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నుంచే గొప్ప విజయాలు సాధ్యం

### చేగుంటలో డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి

### రాష్ట్ర మంత్రి డా. జి వివేక్ వెంకటస్వామి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే అత్యున్న విజయాలు సాధించగలరని రాష్ట్ర శక్తి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల శాఖ మంత్రి డా. జి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శనివారం సర్వఏ స్కూల్ కిట్స్ అధ్యర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి వివేక్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఐఐటీ, ఐఐఐటీ, మెడికల్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమని చెప్పారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. చేగుంట ప్రాంత ప్రజల చిరకాల కోరికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కళాశాల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, సర్వఏ మేనేజింగ్ డైరెక్టర్, సంకల్ప్ సంస్థ ప్రతినిధులు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, చేగుంట సర్పంచ్, ఉపసర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వర్షాలతో రైతన్నల్లో కొత్త ఆశలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో గత కొన్ని రోజులగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో ఆందోళనకు గురైన రైతులకు రెండు మూడు రోజులుగా కురస్తున్న చిరుజల్లులు ఊరటనిచ్చాయి.ఆలస్యంగా అయినప్పటికి కురిసిన వర్షాలతో పోలాల్లో తేమ పెరగడంలతో రైతన్నల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ వర్షాలతో ఇప్పటికే విత్తిన పూపస పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పత్తి మొక్కజోన్న పెసర కంది మినుము తదితర పంటలకు ఈ వర్షాలు ఎంతో మేలు చేశాయని చెబుతున్నారు. వర్షాభావం కారణంగా ఎదుగుదల మందగించిన పంటలు ఇప్పుడు కోలుకునే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా వరి సాగు చేపట్టేందుకు కూడా ప్రస్తుత వర్షాలు అనుకూల పరిస్థితులను కల్పించాయి.

చెరువులు కుంటలు వాటుల్లో కొంత మేర నీటి ప్రవాహం పెరగడంతో వ్యవసాయ పనులు ఊపందుకుంటున్నాయి. పోలాల్లో దుక్కిపనులు నాట్ల ఏర్పాట్లు వేగవంతం అయ్యే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. గత కొద్ది వారాలుగా వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తకపోవడం మొలకెత్తిన పంటలు ఎండిపోవడం వంటి పరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు, అయితే ఇటీవల కురిసిన చిరుజల్లులు ఆందోళనను కొంత మేర తగ్గించాయని వారు చెబుతున్నారు.మొత్తానికి ఆలస్యంగా పలకరించిన వర్షాలు గూడూరు మండల రైతన్నల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా ఈ సీజన్‌లో ప్రకృతి పూర్తిగా సహకరించాలని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

## 'సర్' ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ–2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, తెలంగాణ రాష్ట్ర స్కిల్, హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ శాఖ కార్యదర్శి శ్రీమతి హరి చందన దాసరి, అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, స్వీకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపట్టికను కచ్చితంగా పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణపై ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు ఎందుకు దరఖాస్తు సమర్పించాలి, ఎప్పుడు, ఎక్కడ, ఎలా సమర్పించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు వంటి సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.శాశ్వతంగా నివాసం మారిన వారు, వలస వెళ్లిన వారు, ఓటరు జాబితాలో మార్పులు చేయించుకోవాల్సిన వారు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలి పోకుండా చూడాలని పేర్కొన్నారు.జిల్లా అధికారులు ప్రతిరోజూ కార్యక్రమ పురోగతిని పోలింగ్ కేంద్రాల వారీగా విశ్లేషిస్తూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, సంబంధిత జిల్లాల ఎన్నికల విభాగ అధికారులు,ఈ ఆర్‌ఓలు, ఏ ఈ ఆర్ ఓలు, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బ్రేకర్ల ఆధునికీకరణ పనులు పరిశీలించిన ఎస్ఇ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఆటోమేషన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 11 కేవీ బ్రేకర్ మెకానిజం రెట్రో ఫిట్టింగ్ పనులను సూపరింటెండింగ్ ఇంజనీర్ సంపత్ రెడ్డి శనివారం పరిశీలించారు. పాత మెకానిజం వల్ల తలెత్తుతున్న సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా చేపట్టిన ఈ ఆధునికీకరణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన మెకానిజం ద్వారా బ్రేకర్ల పనితీరు మరింత మెరుగుపడుతుందని, పాల్ట్‌ల సమయంలో వేగవంతమైన ట్రిప్పింగ్, సురక్షితమైన ఆపరేషన్ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు వేణుగోపాల్, రాజ్‌కుమార్, అజయ్ కుమార్, లైన్‌మెన్‌లు రాములు, జానీ,పాల్గొన్నారు.

## సురేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కంటి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్పల సురేష్ బాబును పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్వినిరెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు, ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న, మండల నాయకులు రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

## యథావిధిగా కలెక్టరేట్‌లోనే ఔట్ సోర్సింగ్ ఎంపిక పరీక్ష

**ప్రజాపక్షం/జనగామ టౌన్ /జనగామ:** జనగామ పట్టణంలో ధర్మకంచ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరగాల్సిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విభాగాల్లోని ఖాళీ పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఎంపిక కోసం ధర్మకంచ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగాల్సిన ప్రవేశ పరీక్షను అనివార్య కారణాల వల్ల యథావిధిగా కలెక్టరేట్‌కు మార్పు చేస్తూ జిల్లా ఉపాధి కల్పన అధికారి ర్యాకం కుమారస్వామి తెలిపారు. కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గ్రహించాలని సూచించారు. వివరాలకు 7995430401 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. పరీక్ష ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోగా కలెక్టరేట్‌కు చేరుకోవాలని సూచించారు.

## 32 ఏళ్ల సేవలకు గుర్తింపు ఇవ్వాలి: జమాల్ షరీఫ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కాంగ్రెస్ పార్టీలో 32 ఏళ్లుగా సేవలందిస్తున్న టీపీసీసీ మైనార్టీ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, అడ్వకేట్ మహ్మద్ జమాల్ షరీఫ్ హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన బయోడెటాను అందజేస్తూ పార్టీలో నామినేటెడ్ పదవి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో నయీం,రఫీ, రయీస్, పాల్గొన్నారు.

## అక్రమ పట్టా పొందిన వారిపై చర్య తీసుకోండి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** కొత్తపేటలో అక్రమ పట్టా పొందిన వారిపై చర్య తీసుకోవాలని రైతులు కోరారు. 2018లో అప్పటి ఎమ్మార్వో అధికారి అక్రమంగా పట్టాలు జారీ చేశారని ఆరోపిస్తూ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన సుద్దాల మొగిలి, సుద్దాల పరశురాములు శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆవేదన వ్యక్తం చేశారు.తాము 1980 నుంచి 2020 వరకు సదరు భూములను అనుభవిస్తున్నామని, తమ పేర్లపై సర్వే నం153 లో చేరో 0.23 గుంటల చొప్పున భూమి నమోదు అయిందని తెలిపారు. గతంలో సాదా బైనామా కోసం దరఖాస్తు చేసినా తిరస్కరించారని వారు పేర్కొన్నారు. అప్పటి విఆర్ ఏ గా పనిచేసిన నిమ్మల సాంబయ్య తండ్రి: కొమురయ్య తమ భూములను అక్రమంగా, ఆనాటి తహసిల్దార్ తో కుమ్మక్కై అక్రమ పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. 2017లో ఫైల్ నంబర్ బి/63705/2017 కింద చేసిన సాదా బైనామా దరఖాస్తును 13/12/2017న క్యాన్సిల్ చేసి, కేవలం 7 నెలల్లోనే 25/07/2018న అదే వ్యక్తి పేరిట పట్టా జారీ చేశారని ఆరోపించారు. అది ఉద్దేశపూర్వకంగా చేసిన అక్రమ పట్టాయని నేటికీ మేము మోకాల ఉన్నామని, రికార్డులను పరిశీలించి మోక పరిశీలన చేసి న్యాయం చేయాలని కోరారు. 020లో తాము మళ్లీ సాదా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నామని, దాని నంబర్లు ఆర్‌ఒఎస్ 022003321143, ఆర్‌ఒఎస్022003207208 అని తెలిపారు. అట్టి సాదా బైనామా దరఖాస్తు ఉందని, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని సుద్దాల మొగిలి, సుద్దాల పరశురాములు ఆత్మకూరు తాహశీల్దార్ జగన్మోహన్ రెడ్డికి మెమోరాండం ఇవ్వగా ఈ సందర్భంగా బాధిత మద్దతు దారులు పాల్గొన్నారు.

## దోపిడీ లేని సమాజం కోసం ఉద్యమించండి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** నేటి సమాజంలో అంతరాలు పెరిగిపోయి పేదరికం,దోపిడీ, వివక్షత తీవ్రమవుతుందని, సమ సమాజ స్థాపన కోసం వర్గాలు లేని సమాజం కోసం నిరంతరం వర్గ పోరాటాలు చేయాలని, సమాజం అభివృద్ధి కావాలంటే అది వర్గ పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ దీన్ దయాల్ నగర్ లోని, ఉపాధ్యాయ భవన్లో సిపిఎం హనుమకొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్లాసులకు ప్రిన్సిపాల్ గా బొట్ల చక్రపాణి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం మతం ప్రాంతం ఆధారంగా ప్రజల మధ్య విభజన తీసుకువస్తూ పరిపాలన చేస్తుందన్నారు, నూతన ఆర్థిక విధానాల మూలంగా దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు, ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల రద్దు రైతు చట్టాల రద్దు చేసి యాజమాన్యాలకు బహుళ జాతి కంపెనీలకు లాభాలు తెచ్చే విధంగా లేబర్ కోడులు, వ్యవసాయ చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని,, వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, రాగుల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు టి ఉప్పలయ్య,వి వీరన్న, మంద సంపత్,దొగ్గల తిరుపతి, కాడబోయిన లింగయ్య, వేలు రజిత, ఎల్ దీప నాయకులు గుమ్మడిరాజుల. రాములు, ఓరుగంటి. సాంబయ్య, కారు ఉపేందర్, మంద మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా కిసాన్ దివస్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఓఐ) ఆధ్వర్యంలో శనివారం కిసాన్ దివస్ అభినందన కార్యక్రమాన్ని ఖిలా వరంగల్ లోని దీపు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఓఐ హెడ్ ఆఫీసు జనరల్ మేనేజర్ ముఖేష్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వ్యాపార, వ్యవసాయ, గృహ నిర్మాణ, వాహనాలు, విద్య తదితర రుణాలు త్వరితగతిన అందించేందుకు బిఓఐ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, అభివృద్ధి, సుస్థిర వ్యవసాయం దిశగా బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తున్న కృషి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రైతుల అభివృద్ధే దేశ అభివృద్ధిగా బావించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్, బ్యాంకు మేనేజర్ లు గోపీక్రిష్ణ, భూక్యా తారాచంద్, రాజేష్, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కస్టమర్ లు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పుస్తక పఠనం అనేది వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞాన సముపార్జనకు అత్యంత ప్రభావవంతమైన సాధనమని ప్రముఖ నవలా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, సాహితీవేత్త అంపశయ్య నవీన్ అన్నారు.శనివారం ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ చేపట్టిన ఐ లవ్ రీడింగ్ – ఐ లైక్ లైబ్రరీ కార్యక్రమం గురించి తెలుసుకున్న అంపశయ్య నవీన్, శ్రీనివాస్‌ను తన నివాసానికి ఆహ్వానించి కార్యక్రమం ఉద్దేశాలను అభినందించారు. ఈ సందర్భంగా తన చిన్న కుమారుడు శశికిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని,సాహిత్యానికి సంబంధించిన పలు విలువైన పుస్తకాలను త్వరలోనే ఈ కార్యక్రమానికి విరాళంగా అందజేస్తానని ప్రకటించారు.అనంతరం కార్యక్రమ ప్రచార స్టిక్కర్లను అంపశయ్య నవీన్ ఆవిష్కరించి, ఈ వినూత్న కార్యక్రమం మరింత మంది పుస్తక ప్రేమికులను, దాతలను ప్రేరేపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆసక్తిగల దాతలు పుస్తకాలను విరాళంగా అందజేయాలనుకునే వారు 9949709866 నంబర్‌లో సంప్రదించాలని, సేకరించిన పుస్తకాలను అవసరమైన గ్రంథాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పాఠకులకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా అంపశయ్య నవీన్ చిన్న కుమారుడు శశికిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని శనివారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న మాజీ చీఫ్ విప్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు అంతరాలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి మంత్రపుష్పాలతో వేదాశీర్వచనం (ఆశీర్వాదాలు) పలికారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, పవిత్ర తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని వారికి బహూకరించి గౌరవించారు.అమ్మవ్వారి దర్శనం అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... దుర్గమ్మ తల్లి కృపాకటాక్షాలతో రెండు తెలుగు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించాను. అమ్మవారి దర్శనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరిగింది. ఆలయ అధిక్షారులు చేసిన ఏర్పాట్లు, ప్రోటోకాల్ మర్యాదలు చాలా బాగున్నాయి అని పేర్కొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/వేలేరు :** వర్షాకాలంలో ప్రాణ,ఆస్తి నష్టాల బారిన పడకుండా వేలేరు మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేలేరు మండల విద్యుత్‌శాఖ అధికారి ఎఇ కుమారస్వామి శనివారం ఒకప్రకటనలో తెలిపారు.ఈసంధర్భంగా వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,విద్యుత్‌శాఖ అధికారి ఎఇ కుమారస్వామి మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం వేలేరు మండలకేంద్రంలో కురిసిన చిన్నపాటి వర్షానికి వేలేరు మండలకేంద్రం నుండి కమ్మరిపేటకు వెల్లే క్రమంలో రహదారికి సమీపంలో వేలేరు మండలకేంద్రానికి చెందిన జినుకల చిన్నరాజయ్యకు సంబందించిన మేక విద్యుత్ షాక్ గుర్రై మృతిచెందిందని వేలేరు మండల ప్రజలు వర్షాలు కురుసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని మండలంలో ఎక్కడైనా విద్యుత్ ప్రమాద ఘంటికలు ఉన్నట్లైతే తక్షణమే వేలేరు మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమచారం అందించాలని కోరారు.

## పోలీసుల కస్టడిలో గంజాయి బాధితుడు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పలుగ్రామాలలో శనివారం పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ చేయుక్రమంలో వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో ఓబాలుడు గంజాయి సేవిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు వేలేరు మండల పోలీసులు పెట్రోలింగ్ చేయుక్రమంలో నారాయణగిరి గ్రామానికి చెందిన ఓబాలుడు గంజాయి సేవిస్తున్నాడనే నమ్మదగిన సమాచారంతో ఆబాలుడిని ధర్మసాగర్ మండల సబ్ ఇన్స్‌పెక్టర్ వేలేరు మండల పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ ఐ దిలీప్ అదులోకి తీసుకొని ఇంటరాగేషన్ చేస్తున్నాడనే సమాచారం ఎర్రబెల్లి గ్రామంలో నెలకొంది.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణే మా లక్ష్యం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ సాఫీగా జరిగేలా చేయడమే లక్ష్యంగా గ్రామ పంచాయితి పాలకవర్గం పని చేస్తుందని కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం కరెంట్ సమస్యలు తగ్గించేందుకు ఎస్సీ కాలనిలో ఏర్పాటుచేసిన 25 కేవీఏ డీటీఆర్‌ను విద్యుత్తు అధికారులతో కలిసి ప్రారంభించారు. డీటీఆర్‌ల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్నా, అధికారులు కొమురయ్య, రాకేష్, మహేంద్ర రెడ్డి, యాదగిరిరి, లైన్మెన్ యాదగిరి, పాల్గొన్నారు.

## జిపి సిబ్బందికి సర్పంచ్ బిల్ల యాదగిరి గౌరవ వేతనం చెల్లింపు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ సిబ్బందికి తన ఐదు సంవత్సరాల గౌరవ వేతనంలో బాగంగా ఐదు నెలలకు సంబందించిన గౌరవ వేనాన్ని (32,500)అందించడం జరిగింది ఈసంధర్భంగా బిల్ల యాదగిరి మాట్లాడుతూ సర్పంచ్ పదవిలో వచ్చే ఐదు సంవత్సరాల గౌరవ వేతనాన్ని చెల్లిస్తానని ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుతం ఐదు నెలల వేతనాన్ని చెల్లించడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,గ్రామపంచాయితీకార్యదర్శి విజయ,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడదాం



**ప్రజాపక్షం/గూడూరు:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ ఎస్ సీతానాగరం ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈవిద్య సంవత్సరంలో నిర్వహించన్న తొలి పేరెంట్ టీచర్ మీటింగ్(పిటీఎం) తల్లిదండ్రుల సమక్షంలో జరగడం శుభపరిణామమని ఆయన పేరోన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానాగరం ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్ టీచర్ సమావేశంలో ఆమన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య మౌలిక సదుపాయాలు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి కుటుంబానకి అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామంలోని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచుదామని సూచించారు.సమావేశంలో పాల్గోన్న తల్లి దండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలు విద్యాప్రమాణాల గురించి వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చైతన్యం తీసుకురావాలని నిర్ణయించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చర్ప దేవి అంగన్ వాడి టీచర్లు కమల శ్రీలత లక్ష్మి తల్లిదండ్రులు బద్రమ్మ రమేష్ రవి పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి కుర్మ సంఘం అండ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పోనుగోడు గ్రామానికి చెందిన కుర్మ సంఘం నాయకలు పోతరాజు రవి కుర్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నారు.కాగా చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయి స్వగృహానికి చేరుకున్న సందర్భంగా శనివారం మానుకోట జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ ఆధ్వర్యంలో గూడూరు కేసముద్రం కొత్తగూడ మండలాలకు చెందిన కుర్మ సంఘం నాయకలు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా రవి కుర్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకని దైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు మనోదైర్యాన్ని కల్పించారు. అనంతరం చీర అశోక్ ఆధ్వర్యంలో కుర్మ సంఘం తరపున రూ 43.500 అర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూకష్టకాలంలో సంఘ సభ్యులకు అండగా నిలవడం కుర్మ సంఘం బాధ్యత అని భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన కుర్మ సంఘం నాయకలకు పోతరాజు రవి కుర్మ కుటుంబ సబ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు మధుగిరి సాంబయ్య మండల ఉపేందర్ కుండె కిషన్ మండల మల్లేష్ కెంచ వెంకన్న అన్న వెంకన్న గౌండ్ల యాదగిరి కోరే ఐలయ్య కోరి మల్లేష్ కుండెడే బీరయ్య మంగ కుమారస్వామి చీర శ్రీనువాస్ తదితరులు పాల్గోన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ , ఇంటింటి సర్వే నిర్వహించడంతో పాటుగా ,అవగాహన,అవసరమైన చర్యలు తీసుకుంటూ మిగతా ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని , ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని, సమయపాలన పాటించాలని డాక్టర్ ఎ.అప్పయ్య సూచించారు. శనివారంఆయన హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధి లోనిమునిపల్లి,ఎర్రగట్టు ప్రాంతంలో నిర్వహిస్తున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల అవుట్ రీచ్ సెషన్ లను పరిశీలించారు. మునిపల్లి లో డూలిస్ట్ ప్రకారం ముగ్గురికి టీకాలు ఇవ్వవలసి ఉండగా ముగ్గురికి ఇచ్చినట్లు సిబ్బంది తెలియజేశారు. అలాగే ఎన్సిడి , టీబీ, మాతా శిశు సంక్షేమ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను పరిశీలించారు.ఎన్సీడీ స్క్రీనింగ్ 95 శాతం పూర్తి చేయడం పట్ల ఆయనసిబ్బందినిఅభినందించారు. అలాగే రిపోర్టులను ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పోర్టల్ లో ఎదురవుతున్నటు వంటి కొన్ని సమస్యలను సిబ్బంది ఆయన తెలిపారు.అనంతరం డి ఎం హెచ్ ఓ హసన్ పర్తి ఉన్నత స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆర్బిఎస్కే బృందాల ద్వారా నిర్వహిస్తున్న స్క్రీనింగ్ లో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నుండివివిధపరీక్షలనిమిత్తంకెరీర్ చేసినటువంటి విద్యార్థులతో హెచ్ పివివ్యాక్సినేషన్, రక్తహీనత గురించి ఆయన అవగాహన కల్పించారు. జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, వైద్య అధికారులు డాక్టర్ భార్గవ్ ,డాక్టర్ కృతిక ,డాక్టర్ సురేష్ సూపర్వైజర్లు, నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలు మాను కొని రైతులకు నీళ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాలేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయాలు మానుకొని రైతులకు సాగు నీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి బృందం శనివారం కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్, అన్నారం బ్యారేజీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మీడియా తో మాట్లాడుతూ, రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చే అవకాశాల నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలన్నారు. కాళేశ్వరం అంశాన్ని రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోణంలో పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగేశ్వరరావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగాల సాధనకు నేడు ప్రజా ప్రదర్శన

**ప్రజాపక్షం/కాజీపేట:** కాజీపేట అయోధ్య పురం గ్రామంలో ప్రారంభానికి సిద్ధమవుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు రైల్వే జంక్షన్ ను డివిజన్ ఏర్పాటు చేయాలని ఆదివారం మడికొండ అంబేద్కర్ విగ్రహం నుండి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు జరుగు ప్రజా ప్రదర్శనను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే జాక్ చైర్మన్ కొంద్ర నర్సింగరావు, కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ప్రజా సంఘాల కన్వీనర్ చుక్కయ్య,మునిగాల బిక్ష పతి, రాజన్న, భారత్ బచావో జిల్లా కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, భూనిర్వాసితులు ప్రవీణ్ కుమార్, శంకర్, శ్రీకాంత్, అప్రెంటిస్ యువత అయోధ్య పురం గ్రామ ప్రజలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారని, ఈ ప్రజా ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సర్ పొడిగింపును సద్వినియోగం బిఎల్ఏలు చేసుకోవాలి



**ప్రజాపక్షం/గార్ల :** పొడిగంచిన సర్ గడువును బిఎల్ఏలు సద్వినియోగం చేసుకుని మండలంలో ఒక్కో ఓటు కూడా పోకుండా పర్యవేక్షిస్తూ పనిచేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్ బిఆర్ఎస్ నియమించిన బిఎల్ఏలకు సూచించారు. మండలంలోని సీతంపేట,గోపాలపురం, గార్ల మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ బీఎల్ఏలతో సమీక్షా సమావేశం శనివారం నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియను అగస్టు 3 వరకు పొడిగించిందని,ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఎల్ఏలకు సూచించారు. సర్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టి నియమించిన బీఎల్ఏలు క్షేత్రస్తాయిలో సమర్ధవంతంగా పని చేస్తున్నారని అన్నారు. పలువురు ఓటర్లు ఎన్యూమరేషన ఫామ్స్ పూర్తి చేయడంలో ఇబ్బందులు పడుతున్నారని వారికి సాయంగా గులాబీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఓటర్ ఎన్యూమరేసన్ ఫామ్స్ తీసేకున్న ఓటర్లు సంబంధిత బీఎల్వోలకు వివరాలు పూర్తి చేసిన ఎన్యుమరేషన ఫామ్స్ తిరిగి ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. తప్పులు,అవకతవకలు లేని ఓటర్ లిస్ట్ తయారిలో కీలకంగా మారే సర్ పక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రాందాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజెందర్, మాటీ జెడ్పి చైర్మన్ అంగోత్ బిందు, ఇల్లందు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ హరిసింగ్ నాయక్ సిలివేరు సత్యనారాయణ. మండల బిఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధ, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, బుడిగ మురళి, ఖధీర్బాబాబా,గణేష్, బిఎల్ఏలు, శ్రీనాద్,తాళ్ళూరి అనిల్, బాందారి వెంకట్, మహేష్, ఉమేష్,భూర్ల మమేష్, దేవెందర్, చంటి, శివాజీ,కొండల్ రివు, తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఇటీవల రెడ్డి సంఘం సభ్యుడు పింగిలి నరేందర్ రెడ్డి, వారి అమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబాన్ని రెడ్డి సంఘం సభ్యులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పింగిలి రాజిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బాపురెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమల్లూరు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో కొత్త మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు మునిగేల సాంబులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కి కొత్త మల్లూరు గ్రామంలో పలు సమస్యల పరిష్కరించవలసిందిగా వినతి పత్రం అందజేశారు. వర్షాలు పడుతున్నందున సైడు కాలువలు లేక నీరు నిలబడిపోయి రోడ్లన్నీ బురదమయం అయ్యాయి కాలువలు తియ్యాలని నీరు నిల్వ ఉన్నచోట నీళ్లల్లో దోమలు చేరి ప్రజలకు కుడితే డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున దోమల నివారణకు ఫాగింగ్ చేయవలసిందిగా కాలువలో ఆయిల్ బాయిల్ చేయవలసిందిగా గ్రామంలో రోడ్ల మీద చెత్తతో నిండి ఉన్నందున దాని శుభ్రం చేయవలసిందిగా రోడ్ల పై గుంతలు ఉన్న చోట ఎర్ర మొరం మట్టి పోసి పూడ్చ వలసిందిగా ఊరు మొత్తం బ్లీచింగ్ చల్లాలి. అలాగే సర్ కార్యక్రమం ఎంతవరకు వచ్చిందో అడిగి తెలుసుకుని అర్హులందరికీ ఓటు ఉండే విదంగా వంద శాతం పూర్తయ్యే విధంగా చూడవలసిందిగా సీసీ బిటి రోడ్ల పై ట్రాక్టర్ దమ్ము చక్రాలు నిరోదించాలి అని పంచాయతీ కార్యదర్శి కి ఇచ్చిన వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండారపు పూర్ణయ్య, బట్ట ఆంజనేయులు, స్టాలిన్ సుమంత్ నర్సింహారావు, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

# గొర్ల మేకలకు పిపిఆర్ టీకాలు తప్పకుండా వేయించాలి

**ప్రజాపక్షం/గార్ల:** పిపిఆర్ వ్యాది నుండి గొర్రె మేకల ప్రాణాలను కాపాడటానికి ముందస్తుగా టీకాల వేయించాలని, ఈ టీకాల కార్యక్రమాన్ని మండలంలోని గొర్ల మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బోడేపూడి కిరణ్ కుమార్ కోరారు. గార్ల మండలంలోని పోచారం గ్రామంలో శనివారం నిర్వహించిన పిపిఆర్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ గొర్రేలు,మేకల లో పిపిఆర్ వ్యాధి వలన జీవాలలో అధిక జ్వరం,రక్త విరోచనాలు.దగ్గు,నీరసం వంటి లక్షణాలతో అధిక సంఖ్యలో మరణాలు ఉంటాయని,ముందస్తు టీకాలు వలన మరణాల శాతం తగ్గించవచ్చని తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని జీవాల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ రమ్య,పవువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది శేఖర్,,చందూలాల్ సంజీవ్,విశాల్, కార్యదర్శి శాంత రైతులు పాల్గోన్నారు.

# వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గార్ల :** మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో గెలిచిన వార్డు సభ్యులు ఈ నెల 20 నుండి 31 వరకు జరిగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గార్ల మండల ప్రజాపరిషత్ అధికారి మంగమ్మ ఓ ప్రకటనలో పత్రికకు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్ల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2025 లో పంచాయతీలకు ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు రెండు విడతులుగా ఈ నెల 20 నుండి 31 వరకు ఐదు రోజులు మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా గెలిచిన వార్డు సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మంగమ్మ సూచించారు.

# పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రభుత్వం గృహ అవసరాల కోసం సబ్సిడిపై అందిస్తున్న డొమెస్టిక్ ఎల్పీజి సిలిండర్లు రామాయంపేట మండలంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో యథేశ్చగా వినియోగిస్తున్నారు. వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లను వినియోగించాల్సి ఉండగా అనేక హోటళ్లలో ఇప్పటికి డొమెస్టిక్ సిలిండర్లే దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ సబ్సిడి గ్యాస్ పక్కదారి పడుతున్నప్పటికి అధికారులు చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం హోటల్ యాజమాన్యం డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్న వారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో పలు చోట్ల డొమెస్టిక్ సిలిండర్లను స్వాదీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. ఆసమయంలో అక్రమ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించినప్పటికి ప్రస్థుతం పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడంలేదు. మళ్లీ హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్లు బహిరంగంగానే వినియోగంలో కనిపిస్తుండడంతో అధికారుల తనిఖీలు తూతూ మంత్రంగానే సాగుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం మున్సిపల్ అధికారులు పట్టణంలోని పలు హోటళ్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యతపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కొన్న హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్లు కనిపించినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. కమర్షియల్ సిలిండర్ ధరలు అధికంగా ఉన్నాయని దీంతో బ్లాక్ మార్కెట్‌లో డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నామని అధికారుల ముందు హోటల్ యాజమాన్యం చెప్పడం గమనార్హం. ప్రభుత్వ సబ్సిడి నిజమైన లబ్దిదారులకు చేరేలా అక్రమ వినియోగాన్ని అరికట్టడమే కాకుండా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

## నోట్‌బుక్స్ పంపిణీ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని చండి, పాంబండ గ్రామాల్లో ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతికి చెందిన 30 మంది విద్యార్థిని విద్యార్థులకు దాత కె.వి సోమయాయజులు సీనియర్ అసిస్టెంట్ విద్యుత్‌శాఖ వారి సహకారంతో ఒక్కో విద్యార్థికి 7 నోట్ బుక్స్ చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ట్రస్టు అధ్యక్షులు మూడె రవినాయక్ , ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్, ఉపాద్యాయులు శాస్త్రుల వామనశర్మ, నదన్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీవాణి పాల్గొన్నారు.

# పాఠశాల వంట పనిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దు

### నిత్యావసర వస్తువులు ప్రభుత్వమే సరపరా చేయాలి




**ప్రజాపక్షం/హసన్ పర్తి :** సెంట్రలైజేషన్ విదానంపేరుతో పాఠశాలలో వంటశాల పనిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని ,అలాగే నిత్యావసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి ధర్మల రామ్మూర్తి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఊమేరకు హసన్ పర్తి మండల విద్యాభివృద్ధి వనరుల అధికారి ఎ. శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వపాఠశాలలోమధ్యాహ్నం భోజన నిర్వాహకులు54,200 మంది 24సంవత్సరములనుండి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పాఠశాల విద్యార్థులకు వారంలో మూడు రోజులు కోడిగుడ్లు పెట్టాలని కోరారు. ప్రభుత్వం కోడిగుడ్డు దరను మార్కెట్ రేటు మేరకు ఎనిమిది రూపాయలను చెల్లించాలని తెలిపారు.నిత్యావసర సరుకులు ప్రభుత్వ మే సరఫరా చేయాలనిడిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు, విద్యార్థికి ఒక్కంటికి రూ.25 ఇవ్వాలని కోరారు. అలాగే వంట కార్మికులకు విద్యాశాఖ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వంటకార్మికులనుకార్మికులుగా గుర్తించి నెలకు కనీస వేతనము రూ.26000 చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు.వంట కార్మికులకు ఇఎస్ఐ ,పిఎఫ్ పెన్షన్ విధానాన్ని కల్పించాలని, వంట కార్మికులకు పని భద్రత కల్పిస్తూ విదుల నుండి తొలగించిన వద్దని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమం లో మధ్యాహ్న భోజన కార్మికులు జె .లక్ష్మి, బి.అనిత, ఎస్.కవిత, పి.మమత పి. నాగమణి ,విజయలక్ష్మి సరస్వతి ఆర్ అలేంద్ర స్వరూ ప రమ పాల్గొన్నారు.

# ప్రనత్యామ్నయ పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి



**ప్రజాపక్షం/గార్ల :** రాష్టంలో నెలకొన్న సూపర్ ఎల్‌నివో పరిస్తితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి వనరులు అవసరమయ్యే వరి పంట సాగుకు బదులుప్రత్యామ్నయ పంటలను సాగుచేయాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శనివారం మండల పరిదిలోని పోచారం పంచియతీలో స్థానిక రైతు వేదికలో సర్పంచ్ బాదావత్ రమ్య అధ్యక్షతన నిర్వహించన ఎల్‌నివో పై అవగాహణ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వున్న వాతావరణ పరిస్తితులలో రైతులు పప్పుధాన్యాలు కూరగాయలు చిరు ధాన్యాల సాగుచేసే దిశలో రైతులు ఆలోచించాలని సూచించారు.ప్రస్తుతం రైతు వేదికలో పెసర రకం ఎమ్‌జిజి 385 విత్తనాలు రాయితీ పై అందుబాటులో ఉన్నాయని, ఈ విత్తనాలు పల్లాకు తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని, 80 రోజుల్లో కోతకు వస్తుందని అన్ని కాలలో సాగు చేయుటకు ఇది అనువైన రకం అని, మంచి కాపునిస్తూ రైతుకు లాభం చేకురుస్తుందని భూసారం పెరుగుతుందని వరి మాగాణులలో నీటి పరిమాణులలో నీటి పరిమానం తక్కువగా ఉండడం వలనపెసర సాగు చేసుకోవాలని సూచించారు. స్వల్పకాలిక పంటలను తక్కువ నీటి వినియోగం తో చేయాలని, రసాయన ఎరువుకు బదులు జీవన ఎరువులు,సేంద్రియ ఎరువులను విరివిగా వాడడం వలన భూసారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నటి డాక్టర్ సురేష్ కుమార్, ఏఈఓ పూజిత,గ్రామ కార్యదర్శి,రైతులు పాల్గోన్నారు.

# టిబి రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు:** క్షయ(టీబి) వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పునరుద్దరణకు పోషకాహారం ఎంతో అవసరమని గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా పవన్ కుమార్ తెలిపారు. శనివారం గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అయోధ్యపురం సెంటర్ల్ టీబి రోగులకు పోషకాహార (న్యూటీషన్) కిట్లను పంపిణి చేశారు. గూడూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ప్రస్తుతం మొత్తం 28 మంది టీబి రోగులు నమోదు కాగా వారికి ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు పోషకాహార కిట్లను అందజేస్తున్నట్లు ఆయ డాక్టర్ పవన్ తెలిపారు. టీబి చికిత్స సమయంలో వైద్యులు సూచించిన విధంగా క్రమం తప్పకుండా మందులు వాడడంతో పాటు సవతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా త్వరగా



కోలుకునే అవకాశం ఉంటుందని సూచించారు. పంపిణి చేసిన న్యూట్రిషన్ కిట్‌ల్లో ఒక కిలో గోధుమ పిండి ఒక కిలో పప్పు ఒక అయిల్ ప్యాకేట్ ఒక మీల్‌మేకర్ ప్యాకేట్ రెండు ప్రోటీన్ పౌడర్ ప్యాకేట్లు నాలుగు గుడ్లు ఉన్నాయి. ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ మేరీ హెల్త్ సూపర్వైజర్ రామీల్ హెల్త్ అసిస్టెంట్ సర్దార్ తదితరులు పాల్గోన్నారు.

# పుష్కర వేడుకలు ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తృతీయ పుష్కర వేడుకలు శనివారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జనగామకు విచ్చేసిన శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామికి భక్తులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. డప్పు, చప్పుళ్లు, డోలు విన్యాసాలు, మహిళల కోలాటాలతో చౌరస్తా నుండి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న వేడుకలలో వేదపండితులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చక్రవర్తి, రామాంజన్, కృష్ణమాచర్య తిరువెంగలాచార్య, హేమంత్, జగన్నాథ స్వామి, గోవిందాచార్య, అయ్యంగార్, రాఘవయ్య, వీరరాఘవన్, కళ్యాణ్, విష్ణు, ప్రసన్నాచార్య, ఆదిత్య, శ్రీనివాసాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు పండించుకోవాలి

### వ్యవసాయ అధికారి ఎవో భూలక్ష్మి

**ప్రజాపక్షం/రేగోడ్ :** రేగోడ్ మెదక్ జిల్లా రేగోడ్ మండలం రైతు వేదిక లో అవగాహన సందర్భంగా వాతావరణ పరిస్థితుల ప్రభావం ద్వారా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎవో భూలక్ష్మి మాట్లాడుతూ, సమయానికి తగిన వర్షం వడకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలు తక్కువ కాలమున్న కందులు అపరాలు కూరగాయలు జొన్న, రాగులు, సజ్జ, కొర్ర, కూరాగాయలు, లాంటి పంటల వైపు మొగ్గు చూపాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ చోటు మియి మల్లికార్జున్ మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లకు జరిమానా

**ప్రజాపక్షం/రామాయంపేట:** పరిశుభ్రత పాటించని పలు హో టళ్లు, దుఖాణాల్లో మున్సిపల్ అధికారులు తనిఖీలు చేసి జరిమానాలు విదించారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ద్యేయ ంగా మున్సిపాలిటి అధికారులు రంగంలోకి దిగారు. సానిటరి ఇన్స్‌పెక్టర్ వనిత అద్వర్యంలో పలు వ్యాపార సముదాయాల్లో శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ అపరిశుభ్రత నడుమ వ్యాపారాలు నిర్వహిస్తున్న రెండు దుఖాణాలకు ఒక్కొ దానికి ఐదు వేల జరిమాన ఒక టిఫిన్ సెంటర్‌కు పదివేల జరిమాన విదించారు. బాధ్యతారాహిత్యంగా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడం, దుఖానాల పరిసరాల్లో కనీస పరిశుభ్రత పాటింకపోవడం మరియు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నిషేదిత ప్లా స్టిక్ కవర్లను వినియోగిస్తుండటం వల్లే కఠిన చర్యలు తీసుకోవాల్సి వ చ్చిందని సానిటరి ఇన్స్‌పెక్టర్ వనిత తెలిపారు. వ్యాపారస్తులందరూ మున్సిపల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో మున్ముందు మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈతనిఖీలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, సానిటరి జవాన్ ప్రవీణ్, ప్రసాద్‌లు ఉన్నారు. కాగామున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల పైనే దాడులు చేస్తూ జరిమానాలు విదిస్తున్నారని పెద్ద పెద్ద హోటళ్ల వైపు కనీసం కన్నెత్తి చూడడంలేదనే విమర్శలు ఉన్నాయి.

# పంటలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రస్తుత వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాంప్రదాయ పంటల వైపు కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయశాఖ అధికారులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా మండల వ్యవసాయాదికారి ప్రవీణ్ మాట్లాడుతూ వర్షాలు సరిగ్గా కురవని ప్రస్తుత పరిస్థితిలో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని, అందువల్ల ఎక్కువ నీరు అవసరమయ్యో పంటల జోలికి వెళ్లవద్దని సూచించారు. తక్కువ నీటితో పండే పంటల ద్వారా అధిక దిగుబడి సాదించవచ్చని తెలిపారు. అరుతడి పంటల అధిక లాబాలు వస్తాయన్నారు. రైతులు కాలానికి అనుగునంగా మేలైన యాజమాన్య పద్దతులు పాటించి పంట మార్పిడి చేయాలని తద్వారా భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో శాజీలొద్దీన్, తహశీల్దార్ రజనికుమారిలు మాట్లాడుతూ ప్రభు త్వం వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్న మార్పులను గమనించాలని అధికారులు అందించే సలహాలను పాం టించి నష్టాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈతో పాటు కౌన్సిలర్లు చౌదరి చరిత, శంకర్‌గౌడ్, వివిద గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిదులు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ చేరిన శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ పంచాయతీ

### టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కు వినతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జెండాను మోసి ఎంతో కష్టపడి పనిచేసి ప్రతిపక్షంలో ఉన్న పార్టీని అధికారంలోకి తెస్తే కాంగ్రెస్ పార్టీ అధికారరంలో వచ్చిన తరువాత నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి మమ్మల్ని పట్టించుకోవడం లేదని శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గాంధీ భవనంలో ఫిర్యాదు చేశారు. మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులంతా టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.

**కారు కాంగ్రెస్ పార్టీ నాయకులకే ప్రాధాన్యతపై ఆగ్రహం**

కాంగ్రెస్ పార్టీ అదికారంలో లేనప్పుడు పార్టీ కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి శనవిధాల శ్రమించి అప్పటి అధికార పార్టీతో ఢీకొని అష్టకష్టాలు పడ్డామని మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లు కేసీఆర్ ప్రభుత్వంలో ఉండి అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కారు పార్టీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి ప్రాధాన్యత ఇవ్వడమేంటని ఆయన మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రాజిరెడ్డి పోటీ చేస్తే గులాబి పార్టీ అభ్యర్థికి ఓటేసిన ప్రస్తుత కాంగ్రెస్ నాయకులను వెంటేసుకొని తిరగడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో రాజిరెడ్డి కార్యక్రమాలను చేపట్టడమేంటని ఆయ న మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రాజిరెడ్డి పో టీ చేస్తే గులాబి పార్టీ అభ్యర్థికి ఓటేసిన ప్రస్తుత కాం గ్రెస్ నాయకులను వెంటేసుకొని తిరగడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులను పక్క పెట్టి మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో రాజిరెడ్డి కార్యక్రమాలను చేపట్టడమేంటని ఆన దుయ్యవట్టారు. రాజిరెడ్డి వ్యవహారశైలి నచ్చక కొంత మంది సీనియర్లు పార్టీకి దూరంగా ఉండే దౌర్భాగ్యమొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సునీతారెడ్డి పార్టీని విడిచి వెళ్లినగాని మండలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడింది మేమని, ఇప్పుడు ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి నర్సాపూర్ పార్టీ బలోపేతం కోసం పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డిని మార్చాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

# ''పిల్లలకు సామాజిక బాధ్యత నేర్పాలి''



**ప్రజాపక్షం/ మద్దూరు/ ధూల్మిట్ట :** విద్యార్థుల ర్యాంకుల, మార్కులపైనే దృష్టి పెట్టడం సబబ్బు కాదని, అలాగే విద్యార్థుల పూర్తి శ్రేయస్సు కోసం లక్ష్యంతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలని ధూల్మిట్ట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కొండూరి సతీష్ కుమార్, బదుగు సాయిలు, మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.రాజ్‌కుమార్ తదితరులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతినెల నిర్వహించే పేరెంట్ టీచర్స్ (పిటిఎం) సమావేశంలో బాగంగా శనివారం ఈ విద్యా సంవత్సరం మెదటి సమావేశంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తనా అభివృద్ధి మరియు విద్యార్థుల పూర్తి శ్రేయస్సు గురించిన సమాచారాన్ని పంచుకోవడానికి కీలకమైన వేదిక పాఠశాలలోని విధ్యార్థుల తల్లిదండ్రుల సమావేషం అని తెలిపారు. నేటి రోజుల్లో స్మార్ట్ ఫోన్‌ల వల్ల సోషల్ మీడియాకు విద్యార్థులు, యువత బానిసలుగా మారుతున్నారని, మొబైల్ వ్యసనం చిన్నారుల నుండి యువత వరకు విచ్చలవిడిగా వాడడంతో తోటివారితో విలువలతో కూడిన విద్యకు, బందాలకు దూరంగా, ఒంటరితనానికి అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. వాటి అన్నింటికి చెక్ పెట్టాలంటే విద్యార్థులను స్మార్ట్ సెల్‌ఫోన్‌ల దూరంగా ఉంచడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యకు కేటాయించేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఇందుకు ఉపాధ్యాయుల పూర్తి సహకారం అందిస్తామని, తమతో పాటుగా ఇది విధ్యార్థుల తల్లిదండ్రుల సాకారంతోనే విధ్యార్థులకు విధ్యలో వంద శాతం న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రవేట్, కార్పోరేట్ విధ్యాస్థంలను మించిన నాన్యమైన విధ్యను అందించడంలో ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులము ముందుంటామని వారు అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే మంచి వేదిక పాఠశాల అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల జిజ్ఞాసను తెలుసుకుని వారిని ప్రోత్సహించడంలో, పిల్లలకు సామాజిక బాధ్యతను నేర్పించండంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ప్రముఖ పాత్రను పోషించాలని కోరారు. పాఠశాలలో 100 శాతం ఉత్తిర్ణత, మండల, జిల్లా స్థాయి ర్యాంక్‌లను విద్యార్థులతో సాదింపజేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ, ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్ రెడ్డికి శాలువతో సన్మాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విషేష స్పందన లభించింది.కరీంనగర్ వారి సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో సర్పంచ్ కవ్వంపల్లి అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామస్తులకు బీపి,షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధించాలి

**ప్రజాపక్షం/కొల్చారం :** విద్యార్థులకు సులభంగా అర్ధవయ్యే విధంగా బోధన సాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సూచించారు. శనివారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్ధులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, ఇంటి వద్ద కూడా చదువు పై పర్యవేక్షణ అవసరమని సూచించారు.

## గ్రామపంచాయతీని తనిఖీ చేసిన అదనపు కమిషనర్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటీ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ విజయ్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, గ్రామంలో నివసిస్తున్న జనాభా, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బిల్డింగ్ ల వివరాలు, అలాగే రోడ్ విస్తరణ, ఇతర మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏపీవో ఆదినారాయణ, సర్పంచ్ కళ్యాణ ముదిరాజ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్, పాల్గొన్నారు.

## అనుమతులు లేని కోచింగ్ సెంటర్ సీజ్ చేయాలి...

### ఎఐపిఎస్‌యు నాయకులు డిమాండ్




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణంలోని గురుకృప జూనియర్ కళాశాలతోపాటు ఎటువంటి అనుమతులు లేని మోషన్ కోటా రాజస్థాన్ ప్రైవేట్,కార్పోరేట్ కళాశాలను నడిపిస్తూ,అనుమతులు లేని కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని ఎఐపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని మోషన్ కోటా రాజాస్తాన్ కోచింగ్ సెంటర్ ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మోషన్ కోటా రాజస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ గ్రూపుల పేరిట అడ్మిషన్లు తీసుకొని అనుమతులు లేకుండా నిర్వహిస్తూ,అడిగితే కోచింగ్ ఇస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాగే ఈ కోచింగ్ సెంటర్ గురుకృప జూనియర్ కళాశాల వారిదేనని,అక్కడ అడ్మిషన్లు తీసుకోన్న విద్యార్థులే ఈ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నారని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు చెప్పడం జరిగిందన్నారు. గురుకృప జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థి సంఘ నాయకులకు ఫోన్ చేసి ఆ కోచింగ్ సెంటర్ విషయంలో మీరు జోక్యం చేసుకోవద్దని అన్నట్లు కుమార్ తెలిపారు. కళాశాల నిర్వహించే సమయంలో మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కళాశాలకు వెళ్లకుండా కోచింగ్ సెంటర్లకు రావడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ కోచింగ్ తీసుకుంటే ఇంటర్మీడియట్ అడ్మిషన్ ఏ కాళాశాలలో తీసుకున్నారో అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా అటెండన్స్ ఎలా వేస్తారని ప్రశ్నించారు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సంబంధిత విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా ఎటువంటి అనుమతులు లేవని క్లాసులు జరుగుతున్న సమాయాలలో కోచింగ్ సెంటర్లు నిర్వహించకూడదని తెలిపినట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. విద్యాశాఖ అధికారులు సందర్శించి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉదృతం చేయడంతోపాటు,ప్రత్యక్ష దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు,రవి,స్వామి,అరవింద్ తదితరులు పాల్గోన్నారు.

## రంగాయపల్లి గ్రామస్తులకు అండగా వంటేరు ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం,రంగాయపల్లి గ్రామస్తులకు అండగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఉంటానని తెలిపారు. ఎమ్మేస్ అగర్వాల్ పరిశ్రమ మూతపడే వరకు పోరాటం కొనసాగిస్తానని అన్నారు. శనివారం వంటేరు ప్రతాప్ రెడ్డి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మేస్ అగర్వాల్ పరిశ్రమ నుండి బయటకు వస్తున్న కాలుష్యపు నీటిని పరిశీలించారు.పరిశ్రమ నుండి వస్తున్న నీరు గ్రామంలోని చెరువులోకి వెళ్లి చెరువును పూర్తిగా కలుషితం చేస్తుందని పేర్కొన్నారు. ఆ కలుషితమైన నీరు భూగర్భ జలాల్లోకి ఇనికి పోవడంతో బోర్ల నుంచి వచ్చే నీటి వల్ల గ్రామస్తులకు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డ్,ఇతర సంబంధిత అధికారులు, పరిశ్రమ నుండి వెలువడుతున్న వ్యర్థాలను పరిశీలించి పరిశ్రమపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు నాగభూషణం, అర్జున్, బీక్షపతి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** ప్రస్తుత ఎల్‌నినో(వర్షాభావ) పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో మండల తహశీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, మండల సొసైటీ సీఈఓ, గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రటరీలు పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగబడినిచ్చే సజ్జలు, కొర్రలు, రాగులు వంటి చిరుధాన్యాలు (విల్లెట్), కందులు, పెసర్లు, మినుములు, వేరుశనగ, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలు ఈ పరిస్థితికి ఉత్తమ ప్రత్యామ్నాయాలు అని మండల తహసిల్దార్ రైతులకు వివరించారు. ఈ సంక్షోభ పరిస్థితుల్లో రైతులు అధైర్యపడకుండా, అధికారులు సూచించారు. యాజమాన్య పద్ధతులు పాటించి పంట నష్టాల నుండి బయటపడాలని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు.

## వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు

### మండల వ్యవసాయ అధికారి రాజేష్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలం పరిధిలోగల గడి పెద్దాపూర్ గ్రామంలో శనివారం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని చెరువులు, కుంటలు, వ్యవసాయ క్షేత్రాల్లో నిల్వ చేసుకోవడం, నేలలో తేమను కాపాడే చర్యలు చేపట్టాలని వివరించారు. అదేవిధంగా నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల సజ్జ, కొర్రలు,కంది, నువ్వులు,ఆముదం, ఆయిల్ పామ్, ఆకుకూరలు కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.

## తక్కువ నీరుతో పండే పంటలు సాగు చేయాలి

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలం రైతు వేదికలో ఎల్‌నినో వలన ఏర్పాడే వార్షభావ పరిస్థితులపైన అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. జిల్లా విద్య అధికారి రాజు, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ ఎల్‌నినో వలన ఏర్పడే వర్షాభావ పరిస్థితుల వలన వర్షాపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. దీని ఫలితంగా భూగర్బ జల మట్టం క్షిణించే అవకాశం ఉందని, అధిక నీరు అవసరం ఉన్న వరి పంటకి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన అపరాలు, చిరు ధాన్యలు, వేరుశనగ ,జొన్న మరియు కూరగాయలు మొదలగు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు వ్యవసాయ విస్తరణ అధికారులు నిరోషా స్రవంతి, లక్ష్మి , రూతు, అమృత్ వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించండి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఎలినో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, డిఎల్‌పిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రాజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లంపేట రైతు వేదిక లో రైతులకు ప్రస్తుత వాతావరణంపై ఎలినో ప్రభావం,తో వ్యవసాయం పై ఏ విధంగా ప్రభావం చూపించనున్నధో అవగాహన కల్పించారు. ప్రత్యేనామా పంటల సాగు అవసరం పై రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పి.ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ విష్ణువర్ధన్, తహిసిల్దార్ సతీష్, మల్లంపేట్, నర్సింగరావుపల్లి, కందిపల్లి, ఎల్లాపూర్ గ్రామ సర్పంచ్ లు, ఏఈఓ లు మండలం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిఎస్ చైర్మన్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండలం పరిధిలోని పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, చీకోడ్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధంశేట్టి దత్తు తండ్రి సిద్ధంశెట్టి.సంగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి శనివారం పాత లింగాయిపల్లి గ్రామానికి చేరుకుని సంగయ్య చిత్రపటానికి పూల మాల వేసుకుని నివాళాలు అర్పించారు. వీరి వెంట మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, జిల్లా నాయకుడు సోములు, మాజీఆలయ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ఉన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల పై మొగ్గు చూపాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రత్యామ్నాయ పంటల పై రైతులు మొగ్గు చూపాలని అధికారులు రైతులకు సూచించారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామ రైతు వేదికలో శనివారం రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ రాజు రెడ్డి మాట్లాడుతూ స్వల్పకాల పంటలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్వల్పకాల పంటలు మొక్కజోన్న పెసర, బెబ్బెర, కందులు, జొన్న, అలాగే కూరగాయలు ప్రత్యామ్నాయ పంటలు అయినా ఆపరాలు, చిరుధాన్యాలు, వేరుశనగ, లాంటి పంటలపై అవగాహన కల్పించారు. ఎలినినో ప్రభావం వల్ల ఈ వర్షాకాలం వర్షాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, రమ్య, ఎంపీఓ రంజిని కాంత్, ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మాగౌడ్, ఉప సర్పంచ్ దేవరాజ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని బంధన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సంది దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎలుకపల్లి రమేష్, నాగేశ్వరావు, బొమ్మినేని సురేందర్ రెడ్డి, ఇస్లావత్ సంతోష్, లావుడ్యా నరేష్, సంకినేని ఎల్ల స్వామి, ఐత రవి, చందు లక్ష్మ ణ్, పెందోటా శివ, ఐత జంపి, తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న స్వామి ఉత్సవాలకు మురళీధర్‌రావుకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించనున్న ఉర్సు బీరన్న స్వామి ఉత్సవాలకు మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్ రావును దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శనివారం హనుమకొండ రాంనగర్‌లోని ఆయన నివాసంలో ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయ చైర్మన్ మరుపల్ల రవి, కమిటీ సభ్యులతో కలిస పూల మొక్కతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ ఈ నెల 25న జరిగే ఉత్సవాలకు కురుమ కుల ఇలవేల్పు శ్రీ బీరన్న స్వామిని దర్శించేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తారని, సుమారు 150 బోనాలతో మహిళలు ఆలయానికి చేరుకుంటారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తరుపున అవసరమైన ఏర్పాట్లు చేయాలని కొండా మురళీధర్‌రావును కోరారు. దీనిపై కొండా మురళీధర్‌రావు స్పందిస్తూ అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి, గౌడ కోటేశ్వర్, మరుపల్ల గౌతమ్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కురుకుల్లా, భేరుండా అవతారంలో భద్రకాళి అమ్మవారు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్‌లోని శ్రీ భద్రకాలి దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని కురుకుల్లా, సాయంత్రం భేరుండా రూపాల్లో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యారాధనలో క్షీరాన్ననివేదన, నీరాజనం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో దశమహావిద్యలలోని కాళీ, షోడశీక్రమాలను అనుసరించి ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. కురుకుల్లా రూపం సంసారసాగరంలో ఉన్న జీవులను మోక్షమార్గానికి చేర్చే శక్తికి ప్రతీకగా, భేరుండా రూపం భక్తుల పాపాలను శమింపజేసే దైవ స్వరూపంగా భావిస్తారని ప్రధానార్చకులు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ‘సర్’ ప్రక్రియలో ప్రతిఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలి

### సర్ ప్రక్రియను రెండు నెలలు పొడిగించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 24న ప్రారంభించబడిన ప్రక్రియలో ఇప్పటివరకు 50 శాతం కూడా పరిపూర్తి కాలేదని వార్తలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అనేకమంది దినసరి కూలీలు వలస కూలీలు ఉన్నారని, రెక్కాడితే కాని డొక్కాడని శ్రమజీవులు ఉపాధి పనుల కోసం వివిద ప్రాంతాలకు వెళ్తారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు నేటికి అత్యధిక సంఖ్యలో నిరక్షరాశ్యులుగా ఉన్నారన్నారు. వారికి సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమైనారన్నారు. 2002 ఓటర్ లిస్ట్ లో తమ పేర్లను చూసుకోవడం వారికి ఇబ్బందిగా ఏర్పడి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇప్పటికీ కొందరికి అందని పరిస్థితి ఉందన్నారు. ఫిలప్ చేసి ఇచ్చిన ఓటర్ల ఫారాల డిజిటలైజేషన్ కూడా నత్తనడకన నడుస్తున్నదన్నారు. సర్ ప్రక్రియను పొడిగించాలని వివిధ పార్టీలు సంస్థలు విజ్ఞప్తి చేస్తే కేవలం పది రోజులు పెంచి ఆగస్టు 3తో ముగుస్తుందని ప్రకటించడం దారుణంగా ఉందన్నారు. చనిపోయిన వారి ఓట్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉన్న వారివి తొలగించాలి. కానీ అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా తొలగించకుండా ఎన్నికల కమిషన్ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంతో అనేక ప్రాంతాలలో నేటికీ చాలా మందికి ఎన్యూమరేషన్ ఫారాలు ముట్టని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఏ ఎన్నికలు లేనందున హడావుడిగా సర్ ప్రక్రియను నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. వాస్తవ పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకొని సర్ ప్రక్రియను రెండు నెలల పాటు పొడిగించి అర్హత గల వారందరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నవీన్ నాయక్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ పై దాడి చేసిన మట్టి మాఫియా ఓర్సు రాజు, సంపంగి గణేష్, ఆలకుంట విజయ్ , సంపంగి రుద్ర, అనిల్, చింటూ, సంతు, సాయిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని మాధన్నపేట చెరువు మత్తడి ప్రాంతంలో ఎటువంటి పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్నారని, దీనిపై ఆర్డీవో, ఐబి ఇంజనీరింగ్ విభాగం డిఈ తక్షణమే స్పందించి అక్రమంగా మట్టిని తవ్వి నర్సంపేట ప్రాంతానికి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ వారి ట్రాక్టర్లను, టిప్పర్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలో పోలీసు వ్యవస్థ ఉన్నదా లేదా రెవిన్యూ డిపార్ట్మెంట్ పనిచేస్తుందా లేదా మాకు అనుమానం వస్తున్నదని, ప్రతిరోజు మట్టిని టిప్పర్లను ద్వారా మద్యం మత్తులో డ్రైవర్లు విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తూ అనేకమంది ప్రజలను గాయపరిస్తున్నారని, అయినా కూడా వారిపై చర్యలు లేదని విమర్శించారు. గతంలో అదే ప్రాంతంలో జిపిఓ అధికారిని కొట్టడం జరిగిందని, అదే ప్రాంతానికి చెందిన సాయి అనే వ్యక్తిని మట్టి మాఫియా గుండాలు కొడితే కోమలో ఉన్నారని, వారి కుటుంబాన్ని పరామర్శించిన దాఖలు లేవన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పేరుచెప్పుకోని ఇష్టారాజ్యంగా మట్టిమాఫియాను కొనసాగిస్తున్నారని, అడిగితే వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారని విమర్శించారు. ఈ దాడులను తక్షణమే ఆపాలని, పరిమిషన్ లేకుండా నడుస్తున్న మట్టిమాఫీ ఆపి, వాటికి సంబంధించిన వాహనాలను సీజ్ చేయాలని, మట్టి మాఫియా గుండాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా జగన్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు సంతోష్ నాయక్, ధారావత్ సుభాష్ నాయక్, కొర్ర రాంలాల్, మాలో త్ శ్రావణ్ కుమార్, గూగుల్ సుమన్ నాయక్, బానోత్ గాంధీ నాయక్, ఇస్లావత్ నెహ్రూ, బోడ రమేష్, బాదావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** తెలంగాణలో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన నాయకుల స్మారకార్థం ఆగష్టు 2 నుండి 18 వరకు నిర్వహించే అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కెజికెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బాలగోయిన రాంబాబు గౌడ్ పిలుపునిచ్చారు. రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో బస్సు యాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ప్రారంభమయ్యే యాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పాపన్న జయంతి రోజున హైదరాబాద్‌లో ముగుస్తుందని తెలిపారు. ఆగష్టు 16న నర్సంపేట, 17న రాయపర్తి మీదుగా యాత్ర సాగనున్న నేపథ్యంలో గీత కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పులి సోమయ్య, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడిన కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తి ప్రమాదాల్లో మృతిచెందిన కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రతి గీత కార్మికుడికి ద్విచక్ర వాహనం అందించాలని కోరారు. ఈ సమావేశంలో తేరాల సదానందం, పంతంగి వేణు, మచ్చ గురువయ్య గౌడ్, బత్తిని రాజబాబు గౌడ్, నారగోని శ్యాంప్రసాద్ గౌడ్, కోలా యాకయ్య గౌడ్, గాజుల సుధాకర్ గౌడ్, బొమ్మెర వీరస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వేరోనికా కుమార్‌కు నివాళి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 18వ డివిజన్ ఎస్ఆర్‌టి కాలనీకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వేరోనికా కుమార్ ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరోనికా కుమార్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, పాస్టర్ పుల్ల జగ్జీవన్ బాబ్జి, మాజీ కార్పొరేటర్ వాస్కుల బాబు, కాంగ్రెస్ నాయకులు వివేక్, జాను శ్యామ్‌సుందర్, పాల్గొన్నారు.

## బొల్లికొండ గ్రామ పంచాయతీ సిబ్బంది యాకన్న మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యాకన్న అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత మూడు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యాకన్న మృతితో బొల్లికొండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విధి నిర్వహణలో నిరాడంబరంగా సేవలందించిన యాకన్న మరణం పట్ల గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, సహోద్యోగులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు అన్ని రంగాలల్లో రాణించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థులు అన్ని రంగాలల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మహేశ్వరంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన (ట్రై బ్లజ్ ) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీ లక్ష్మి రామానంద్ పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన ముఖ్య అతిథులను విద్యార్థి విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించారు. విద్యార్థి నాయకులుగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జి అందించి విద్యార్థులను చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అభినందించారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ దినదిన ప్రవర్తమానంగా వివిధ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే ఉపాధ్యాయుల బోధనల ఆలకించి అన్ని రంగాల రాణించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా స్పోర్ట్స్, వ్యాయామంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం చైర్ పర్సన్, టిపిసిసి సభ్యుల్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ స్పందన, కరస్పాండెంట్ రష్మిత, సిస్టర్ మారియా, సిస్టర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ లోక్ అదాలత్

### చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి సులువైన మార్గం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** బ్యాంకులు, చిట్ ఫండ్ కంపెనీల లావాదేవీల్లో తలెత్తిన ఎన్.ఐ ఆక్ట్ కేసుల పరిష్కారం కోసం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి జే.జీవన్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం, జిల్లా న్యాయసేవాధికార ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, స్పెషల్ లోక్ అదాలత్ ని వినియోగించుకోని కేసులను పరిష్కారం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్లు, చిట్ ఫండ్ కంపెనీ ల ప్రతినిధులకు, కక్షిదారులకు సూచించారు. నవంబర్ 21వ తారీఖున మరోసారి స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.సురేష్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఐ.శివకుమార్, న్యాయవాదులు కే. చిరంజీవి, కే.కవిత, సంగేమ్ రవీందర్, నేహాల్, డి. ప్రవీణ్, రవి కుమార్, జి. ప్రియాంక, వి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా ముజఫర్



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా శనివారం ముజఫర్ బాధ్యతలు స్వీకరించారు. ముజఫర్ మైలారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తు పదోన్నతి పొందారు. నూతన ఏఈగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది బాబురావు, శ్రీను, సునీల్, దయాకర్, శ్రీను, అన్వర్, శ్రీకాంత్, సురేందర్, రాజు, మురళి, పురుషోత్తం, పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఆదేశానుసారం, ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టులలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించబడ్డాయి. దీనిలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కన్హయ్యలాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధులీక తేజ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి చంద్రయ్య, బార్ సభ్యుల్లు, వివిధ బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### లింగాల సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్



**ప్రజాపక్షం/తాడ్వాయి:** తాడ్వాయి మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో కొడిశాల గ్రామంలో ఓటరు నమోదు, సవరణ సర్ కార్యక్రమ పురోగతిపై శనివారం గ్రామ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌ఓ బీఎల్‌ఏ లతో మాట్లాడి గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తు ఫారాలు సేకరించారు ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి వాటి ప్రస్తుత పరిస్థితి ఏంటి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అర్హులైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నిర్ణీత ఫారాన్ని నింపి, సంబంధిత అధికారులకు గడువులోగా అందజేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు హక్కును పొంది, దానిని వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మోడెమ్ రాజేష్, జూనియర్ అసిస్టెంట్, బీఎల్‌ఓ మురళి, బీఎల్‌ఏ పిసా, మొబిలైజర్ ఊకె రవీందర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్‌ఎస్‌ఆర్ హాస్పిటల్, వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ దయాబెటాలజిస్ట్ డా॥ ఎన్.రాజి రెడ్డి ఈ నెల 21, 22, 23లో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ఒక ప్రకటనలు వెల్లడించింది. ఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు , థైరాయిడ్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు, అవసరమైన చికిత్స అందించబడుతుందని తెలిపారు. ఆరోగ్య శిబిరంలో భాగంగా సిబిపి, రక్తంలో చక్కెర పరీక్ష ఆర్ బి ఎస్/హెచ్ బి ఎస్), సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. అలాగే లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, హెచ్‌బిఎ1సి వంటి ముఖ్యమైన రక్త పరీక్షలపై 50 ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా, నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారు. ఈ శిబిరం 21,22,23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్‌ఎస్‌ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్, ఆరెపల్లి, వరంగల్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

## ఎంపిడిఒ కార్యాలయమా? కాంగ్రెస్ పార్టీ భవనమా?

### బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయం ఇది ప్రజలందరికీ సమానంగా సేవలు అందించే స్థలం ఏ ఒక్క రాజకీయ పార్టీ కార్యకలాపాలకు వేదికగా మారడం సమంజసం కాదు. ప్రజా సమస్యలపై ఏ పార్టీ నాయకులైనా లేదా ప్రజాప్రతినిధులైనా ఎంపిడిఒను నేరుగా కలిసి వినతిపత్రాలు ఇవ్వడం సమస్యలను వివరించడం సహజమైన ప్రక్రియ నిన్న ప్రభుత్వ కార్యాలయంలో ఒకే రాజకీయ పార్టీ సమావేశాలు నిర్వహించడం సరైన విధానం కాదు అని బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎంపిడిఒ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఎంపిడిఒ పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వ వ్యవస్థ తటస్థతపై సందేహాలు కలిగిస్తోంది. మండల అభివృద్ధి ప్రజా సమస్యలు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించాలనుకుంటే అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ప్రజల ప్రతినిధులను ఆహ్వానించి పారదర్శకంగా సమావేశం నిర్వహించాలి. ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలి అధికార యంత్రాంగం ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుందనే భావన ప్రజల్లో కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ సమావేశాలకు అనుమతించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం ఇలాంటి చర్యలు భవిష్యత్తులో అనవసర వివాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఎంపీడీఓ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా ఉండాలి గానీ, రాజకీయ పార్టీ కార్యకలాపాల నిర్వహణకు కేంద్రంగా మారకూడదు. ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆదివాసీ పవర్ లిఫ్టర్‌కు సహకారం అందిద్దాం

### సౌతాఫ్రికాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక - రూ.2.40 లక్షల ఆర్థిక సాయం అవసరం




**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు మోడెం వంశీ తన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన వంశీ, కఠోర శ్రమతో పవర్ లిఫ్టింగ్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచి, వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో ఇప్పటికే నాలుగు సార్లు బంగారు పతకాలు గోల్డ్ మెడల్స్ సాధించి దేశానికి, రాష్ట్రానికి, తన గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.ఈ ఏడాది ఆగస్టు 16 నుంచి 29 వరకు దక్షిణాఫ్రికా సౌతాఫ్రికాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వంశీ ఎంపికయ్యాడు. అయితే ఈ పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణ, వీసా, వసతి తదితర ఖర్చుల కోసం సుమారు రూ.2,40,000 అవసరం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలో తన కలను సాకారం చేసుకునేందుకు దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని వంశీ విజ్ఞప్తి చేస్తున్నాడు. వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ కుమారస్వామి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారి సహాయానికి మోడెం వంశీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ వేదికపై మరోసారి భారత జెండాను రెపరెపలాడించి బంగారు పతకంతో తిరిగి రావాలని స్థానికులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తూ, వంశీకి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మోడెం నాగరాజు, జిపిఓ ఉన్నారు.

## కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటాం



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జబ్బోనిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జబ్బ మంగయ్య కుమారుడు జబ్బ వెంకటేశ్ ఇటీవల అరోగ్యం బాగాలేక పిడ్స్ తో మృతి చెందాగా శనివారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి జబ్బ వెంకటేష్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం దశదిన కర్మలకు మృతుని భార్య శ్యామంతికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా, ఆదినారాయణ, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, హరికృష్ణ, బొర్రయ్య, సుధాకర్, పాల్గొన్నారు.

## చినుకు పడితే...స్మశానం చెరువే...!

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ ఉర్సు ప్రాంతం, 40వ డివిజన్‌లోని హిందూ స్మశానవాటిక చిన్నపాటి వర్షానికే నీట మునిగిపోతోంది. దీనితో మృతదేహాలకు కనీసం దహన సంస్కారాలు నిర్వహించడం కూడా కష్టసాధ్యగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతులు అందించినప్పటికీ ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపలేదని వారు ఆరోపిస్తున్నారు. ఉర్సు ప్రాంతానికి చెందిన మూడు డివిజన్ల ప్రజలు ఈ ఒక్క స్మశానవాటికపైనే ఆధార పడాల్సి వస్తుండడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు స్మశానవాటికలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

## కారు ఢీకొని పాడి గేదె మృతి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని వరంగల్...ఖమ్మం జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఢీకొని పాడి గేదె మృతి చెందింది. రాయపర్తికి చెందిన మహమ్మద్ అఫ్సర్ పాషా పాడి గేదె శుక్రవారం అర్థరాత్రి జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో వే బ్రిడ్జి దగ్గర వరంగల్ నుండి రాయపర్తి వైపుకు మితిమీరిన వేగంతో వస్తున్న గుర్తు తెలియని కారు అదుపుతప్పి గేదెను బలంగా ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాల్సిందిగా బాధిత కుటుంబం కోరుతుంది.

## బాలాజీ టెక్నోస్కూల్‌లో విద్యార్థుల మాక్ ఎలక్షన్స్

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్లో విద్యార్థులలో ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు మాక్ ఓటింగ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాక్ ఓటింగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశం ఒకటని, ప్రజాస్వామ్య దేశాలలో రహస్య బాలెట్ ద్వారా తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం ఎంతో శ్రేయస్కరమని, స్వచ్ఛమైన పరిపాలన అందుతుందని, ప్రజాస్వామ్యం బలంగా ఉంటుందని తద్వారా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశం సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. మీరు కూడా భవిష్యత్తులో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బలమైన నాయకుడిని ఎన్నుకోవాలని అప్పుడే సుస్థిర పాలన అందుతుందని గుర్తు చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, అసమర్థ నాయకులను బ్యాలెట్ ద్వారానే పదవిలో నుండి తొలగించే అధికారం ఓటరుకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా చాగంటి క్రాంతి కుమార్, పోలింగ్ ఆఫీసర్ గా ఎండి రియాజుద్దీన్, పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు చందు, అనిల్, సంగీత,కవిత తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదొడ్డి పాఠశాలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలి

### ఎంఇఒకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడి దొడ్డి ఎంపీయూపీఎస్ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోదేబోయిన భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కి శనివారం వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే అదనపు ఉపాధ్యాయులను నియమించాలని వినతిపత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో జెజ్జరి సంతోష్, కారం ఆనంద్, పాయం పరమేష్, ఇర్ప భరత్, మొడెం రాంప్రసాద్, మొడెం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.